www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 25 | జనవరి | 2026 | పేజీలు: 08

# కాంగ్రెస్‌కు పట్టం కట్టి ప్రగతికి చోటివ్వండి

**నిష్పక్షపాతంగానే అభ్యర్థి ఎంపిక**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**అవినీతి అక్రమాలు దౌర్జన్యాలకు తావివ్వట్లే**

**ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యం**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : గత రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజలను ఎంతో ఇష్టంగా చూసుకున్నాను.. అవినీతి అక్రమాలకు పాల్పడలేదు. ఎవరి వద్ద డబ్బులు వసూళ్లు చేయలేదు.. మున్సిపాలిటీ అడ్డం పెట్టుకొని సామాన్యుల ఇండ్లు కూల్చలేదు. ఇది కాంగ్రెస్ పద్ధతి.. ఈనాడు పద్ధతి తప్పిన పనులు చేయలేదు గత పాలకుల ..మిగతా 2లో

# ఉపాధి సృష్టికి రోజ్‌గార్ అత్యున్నతం

**కష్టపడి చదివితే సక్సెస్ సొంతం**

**విశ్వగురు స్థానంలో దేశాన్ని నిలపాలన్నదే ప్రధాని లక్ష్యం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**





మేడ్చల్, అక్షిత ప్రతినిధి : విశ్వగురు స్థానంలో భారత దేశాన్ని నిలపాలనేదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని భారత ప్రభుత్వ హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శామీర్ పేట్ మండలం హకీంపేట్ లో గల నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటి అకాడమీ ..మిగతా 2లో

# నిధులను మిగల్చొద్దు

**పీఎం శ్రీ నిధులను సంపూర్ణంగా వినియోగించాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి : పీఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన నిధులను సంపూర్ణంగా వినియోగించాలని శనివారం కలెక్టర్ విసి కార్యాలయంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కె జి బి వి ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. పీఎం శ్రీ స్కీమ్ పరిధిలో ఉన్న పాఠశాలలలో యోగా , సైన్స్, గణిత ప్రయోగాలకు కావలసిన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన, పరిశ్రమల అవగాహన పర్యటనలు, కళలు?హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను సమయానికి, సమర్థవంతంగా ..మిగతా 2లో

# డ్రైవర్లతోనే సురక్షిత గమ్యం

**డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు డ్రైవర్స్ డే**

**సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత**



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి : ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఇదే ప్రజా రవాణా సంస్థ(ఆర్టీసీ)యొక్క నినాదనీగా సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత పేర్కొన్నారు.కాగా ప్రయాణికులను సురక్షితంగా తమ తమ గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్లదే కీలకపాత్రగా ఆమె అభివర్ణించారు.అందుకు డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రతి ఏటా ..మిగతా 2లో

# పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి: వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామంలో గల తెలంగాణ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మెనూ పట్టిక, విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, ఆహారం తయారీకి వినియోగించే కూరగాయలు, నిత్యవసర సరుకుల నాణ్యత ..మిగతా 2లో

## పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి




**మొదటి పేజీ తరువాయి...**
పరిశీలించి పాఠశాల ప్రిన్సిపల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని, పాఠశాల పరిసరాలలో పరిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. తరగతి గదులను సందర్శించి విద్యా బోధన విధానం, మెనూ ప్రకారం భోజనం అమలు అంశాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు గైర్హాజరు లేకుండా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందించవలసిన పండ్లు అందించకపోవడంపై సంక్షేమ అధికారిని అడుగగా సంబంధిత గుత్తేదారు సరఫరా చేయడం లేదని తెలపడంతో సదరు గుత్తేదారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన పండ్లను సరఫరా చేయాలని, సంబంధిత సమాచారాన్ని తనకు అందించాలని ఆదేశించారు. గురుకులానికి ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో అంచనా ప్రతిపాదనల రూపొందించి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్లతోనే సురక్షిత గమ్యం

**మొదటి పేజీ తరువాయి...**
జనవరి 24 న డ్రైవర్స్ డేగా పాటిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.డ్రైవర్స్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డ్యూటీకి వెళ్తున్న డ్రైవర్లకు గులాబీ పూలతో పాటు అరటిపండు అందించి డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు సమాజ సేవకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని, అందుకు వారు పోషించే పాత్ర గొప్పదన్నారు. అంతేకాక నిర్ణిత సమయానికి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలిగే శక్తి వారికి ఒక్కరికే ఉందని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సైదులు, సిబ్బంది ఉన్నారు.

## నిధులను మిగల్చొద్దు

**మొదటి పేజీ తరువాయి...**




వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కేటాయించిన నిధులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగం కాకుండా మిగలకూడదని, ల్యాప్స్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు.పిఎం శ్రీ కింద 26 పాఠశాలలకు 20 రకాల గ్రాంట్ లకు సంబంధించిన బిల్లులు సోమవారం నాటికి ఆన్ లైన్ లో సమర్పించాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు కలెక్టర్ సూచించారు. అవసరమైన మార్గనిర్దేశం అందిస్తూ పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,పి. ఏ.ఓ యాదగిరి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి సృష్టికి రోజ్‌గార్ అత్యున్నతం

**మొదటి పేజీ తరువాయి...**
అథారిటిలో ఏర్పాటు చేసి రోజ్‌గార్ మేళా కార్యక్రమం కింద నియమితులైన యువతకు నియామక పత్రాలను అందించే కార్యక్రమంలో ఎన్ఐఎస్ఎ డైరెక్టర్ డిపి.పరిహార్, డిప్యూటి డైరెక్టర్ అనీల్ దాము లతో కలిసి సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. బండి సంజయ్ కి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అనంతర జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా సహాయ మంత్రి మాట్లాడుతూ ఈ వేదిక ఒక భరోసా, భవిష్యత్తులో ఉద్యోగం కల్పింస్తుందనడానికి ఏలాంటి సందేహాం లేదన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని,





నిరుద్యోగ యువత కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలని అన్నారు. ఉద్యోగ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేదన్నారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచనలు చేస్తూ, కేవలం జీతం కోసం కాకుండా

దేశం, సమాజ సేవకు అంకితభావంతో పని చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యంతో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో కొత్త ఉద్యోగులు నిరంతర భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగమే సాంధించాలనే ధృక్పదంతో కాకుండా, ఉపాధి సృష్టికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాన మంత్రి సంకల్పానికి అనుగుణంగా, రోజ్‌గార్ మేళా ఈ దృక్పథాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చే ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 61 వేల మంది కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించే ఉద్దేశంతో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఎస్ఎ లో మొత్తం 238 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా రోజ్‌గార్ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు.

# కాంగ్రెస్‌కు పట్టం కట్టి ప్రగతికి చోటివ్వండి

**మొదటి పేజీ తరువాయి...**
మాదిరిగా ఎవరిని దోచుకోలేదు.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి బాట వేస్తున్న కాంగ్రెస్ కు ఓటెయ్యండి ధర్మాన్ని గెలిపించండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. శనివారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆయన పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.. గత పదేళ్ల పాలనకు తమ కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు వ్యత్యాసం ఏమిటో ప్రజలే గ్రహిస్తున్నారని అన్నారు. ఎవరిపై రాజకీయ విద్వేషాలు లేవని సంక్షేమం అభివృద్ధి చేయాలని కసి పట్టుదల ప్రజలను చూసి తనలో వచ్చిందని అన్నారు. రెండేళ్లలో 1350 కోట్ల రూపాయలను అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అభివృద్ధికి తాను కంకణ బద్ధుడై ఉన్నానని అన్నారు.





గత పాలనలో ఓల్డ్ హైవే రోడ్డుపై వరినాట్లు వేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈరోజు నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉన్నాయో ప్రజలే చెబుతారని అన్నారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో 88 కోట్లు, రెండవ దఫా 18 కోట్లు, మూడవ దశ దాదాపు 25 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. మరో 80 కోట్ల వరకు వీలైతే నిధులు సాధిస్తానని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

### ప్రజల్లో ఉన్నోళ్లకే టికెట్లు

నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న వారికే కాంగ్రెస్ పార్టీ సెలక్షన్ కమిటీ అభ్యర్థులుగా మున్సిపాలిటీలో ఎంపిక చేస్తుందని అన్నారు. టికెట్ల ఎంపికలో తన ప్రమేయం ఏమీ ఉండబోదని అన్నారు. అన్ని వార్డుల్లో కమిటీలు వేశామని అదేవిధంగా ప్రత్యేక సర్వేలు కూడా జరుగుతున్నాయని వాటి ఆధారంగానే ప్రజలు గుర్తించిన నాయకుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని అన్నారు. టికెట్ రానివారు ఎలాంటి బాధపడాల్సిన అవసరం లేదని వారికి పార్టీ పదవులు లేదా ప్రభుత్వంలో పదవులు వరిస్తాయని స్పష్టం చేశారు. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు టికెట్లు వరిస్తాయని ఎవరి జోక్యం ప్రమేయం ఉండబోదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం విశాల మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్వర్ పాషా దామోదర్ రెడ్డి గంగ్రతి బాలరాజ్ గౌడ్ జంగా నరసింహా యాదవ్ , బస్వం రఘునాయక్,పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్, నలమూని శ్రీధర్ మనీష్ జితేందర్ రెడ్డి అందేమోహన్ దిలీప్ నాగరాజు శ్రావణి,ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, రాయకల్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి వలసలు

**గులాబీ తీర్థం పుచ్చుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు మంద పద్మావతి**


**ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం**

**నల్లమోతు సిద్దార్థ**






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు మంద పద్మావతి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 35వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దైద సత్యం సమక్షంలో వీరంతా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు అధికమయ్యాయని అన్నారు. రేవంత్ సర్కార్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బంపర్ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావుకే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్



హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనపై విశ్వాసాన్ని కోల్పోయారని ఆరోపించారు. బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ. 1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాదాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా నల్లమోతు భాస్కర్ రావు కృషిచేశారని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మగ్ దూం పాషా, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, షోయబ్, దైద వెంకటేష్, కోలా రామస్వామి, నేరెళ్ళ శివ, పెండెం పద్మావతి, షెహనాజ్ బేగం, కోదాటి రమ, సరస్వతి, జయమ్మ, మొండికత్తి లింగయ్య, సత్యనారాయణ, బాలు నాయక్, శ్రీకాంత్, శంకర్, నరేష్, కిరణ్, వెంకటేష్, రవి కిషోర్, సైదులు, పవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1350 కోట్లతో షాద్ నగర్ ప్రగతి

**రెండేళ్లలో ఇన్ని నిధులు ఆషామాషీ కాదు**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఎంత ఖర్చైనా సరే షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ఖాళీ నిర్వహించిన అనంతరం ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధికి నిదర్శనంగా ఒక్క పిలుపు మేరకు గ్రామాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు అని తెలిపారు. షాద్ నగర్ పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలో 1350 కోట్ల నిధులు వచ్చాయంటే మామూలు విషయం కాదు అన్నారు. ఏడాదిలోపు అనుకున్న లక్ష్యాన్ని సాధించి షాద్నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే గ్రామాలతో పాటు పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించింది అన్నారు. గత పది ఏళ్ల పాలనలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు ఉండబోవన్నారు. అభివృద్ధిలో నాణ్యతతో కూడిన పనులు, అవినీతి రహిత పాలన దిశగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో 250 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ కళాశాల, అదేవిధంగా స్టేడియంల ఏర్పాటు, పట్టణ ముఖ్య కూడలి నుండి ఆరు కోట్ల రూపాయలతో పరిగి రోడ్డు ఆరు లైన్ల విస్తరణ పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని , అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధికి ఎలాంటి లోటు ఉండదని అన్నారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లోను ప్రజలు అభివృద్ధిని కోరుకోవాలని, కాంగ్రెస్ పార్టీని దీవించి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారితో గెలిపించాలని కోరారు. మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసిన వెంటనే పట్టణ ముఖ్య కూడలి విస్తరణ పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా తెలిపారు..

## అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు క్రమశిక్షణ, పాఠశాల వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నీర్నెముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నీర్నెముల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరవ వార్డు మెంబెర్ ముత్యాల కిషన్, అంగన్వాడీ టీచర్లు చిప్పలపల్లి సౌజన్య, నాగటి మంగమ్మ, ముత్యాల శివ, చిప్పలపల్లి జితేందర్ పాల్గొన్నారు.

## చందానగర్‌లో పార్కింగ్ లేని విజయ నర్సింగ్ హోమ్.. కాలనీ వాసులకి ఇబ్బందులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి స్థానిక కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. రోజుకు 100 మందికి పైగా ఓపీ పేషెంట్లు ఆసుపత్రికి వస్తుండగా, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.మాధవ బృందావనం అపార్ట్మెంట్స్‌తో పాటు ఫ్రెండ్స్ కాలనీ, రాజేందర్ రెడ్డి నగర్, అర్జున్ రెడ్డి కాలనీ, గిరిజ మార్వెల్స్ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఆసుపత్రికి వచ్చే వాహనాల కారణంగా రోజూ రోడ్లపై ట్రాఫిక్ జామ్, నడిచే వారికి ప్రమాదాలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం, కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండా ఆసుపత్రిని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యావంతులమని చెప్పుకునే ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ఇబ్బందులపై నిర్లక్ష్యం చూపడం వారి సంస్కారానికి నిదర్శనమా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారిపై ఆసుపత్రికి వచ్చే వాహనాలు అడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

ఈ విషయంపై జిహెచ్ఎంసి అధికారులు, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పార్కింగ్ సదుపాయం లేకుండా నడుస్తున్న విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

ఆదివారం | 25| జనవరి | 2026

## మాస్కులు అందించిన సిసిఎస్ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** వచ్చే వారంలో ప్రారంభం కానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహించేందుకు తరలి వెళ్ళే పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల విభాగం సహకారంతో సేకరించిన యాభై వేల మాస్కులను సిసిఎస్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు అందజేశారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు మార్గంలో విధులు నిర్వహించే పోలీసులు తప్పని సరిగా మాస్క్ లు ధరించే విధంగా పోలీస్ అధికారులు చొరవ చూపాలని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు, బాలస్వామి, ప్రభాకర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల ఇంచార్జి డా. భాస్కర్ రావు ఏసీపీలు సదయ్య, జాన్ నర్సింహులు, సురేంద్ర,ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, సిసిఎస్, పర్వతగిరి ఇన్స్ స్పెక్టర్లు రాఘవేందర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత

### జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ? 2026 సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పోచమ్మ మ్మమైదానం నుండి వరంగల్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్. డాక్టర్ సత్య శారద, జి ప్రారంభించారు. డబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,ఏసీపీ శుభం, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో రక్త రుగ్మతలకు చికిత్స




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాబు ప్రతినెల రక్తస్రావం అవుతూ ప్లేట్లెట్స్ పడిపోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడున్న వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా అప్లాస్టిక్ అనిమియా గా నిర్ధారించడం జరిగిందని దీనికి ఆల్లో జెనిక్ బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించాము అని సంవత్సరం తర్వాత తన ఆరోగ్యం నిలకడగా ఉందని సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ అశోక్ కుమార్ ( హేమాటలజీ, బియంటి ) ఖమ్మంలో జరిగిన యశోద మెడికల్ సెంటర్ సమావేశంలో తెలియజేశారు. హేమటాలజీ బోన్ మరో ట్రాన్స్ ప్లాంట్ లుకేమియా లింఫోమా మల్టీపుల్ మైలోమ అప్లాస్టిక్ అనీమియా తల సేమియా సికిల్ సెల్ డిసెస్ వంటి రక్త రుగ్మతలకు పెద్దలకు పిల్లలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు.ఇప్పటి వరకు 450 పైగా బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్లు విజయవంతం చేసామన్నారు. దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందించడమే లక్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతుందని తెలిపారు. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ ప్రతినెల నాలుగో మంగళవారం హేమ అంకాలజీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు. సంపాదించాల్సిన నెంబర్ 7075172575 . ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

### అడ్మీషన్ పోస్టర్ ఆవిష్కరణ

### పాల్గొన్న విశిష్ట అతిథి అరుణ కుమారి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక గుడిపాడు రోడ్లో గల తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనది. అడ్మిషన్లు 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులుహాజరైనారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ పేద వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని వారి అభ్యున్నతి కొరకు మైనారిటీ గురుకులపాఠశాలలనుఅంకితభావంతోనడిపిస్తుంది అనితెలిపారు.అందుకనిఈసొసైటీలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లరూపాయలుఖర్చుచేస్తుందనితెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నిరంతరసేవప్రశంసనీయమైనదని తెలిపారు.దానికితార్కాణం విద్యార్థుల ప్రతిభే అని దానికి ప్రత్యక్ష ఉదాహరణ మన స్కూల్ మరియు కాలేజీ ప్రిన్సిపాల్ కత్తి వెంకటరామయ్య అని తెలిపి ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. అలాగే మన సత్తుపల్లి లో ఉన్న ఈ మైనారిటీ గురుకులంలో ప్రతిపేద మైనారిటీవిద్యార్థులుఅడ్మిషన్లుతీసుకోవాలన్నారు.అలాగే నేటి రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు ఆకాశం వైపు చూస్తున్నాయనిఅయినాప్రభుత్వం




ఎన్నో సౌకర్యాలుకల్పిస్తున్నప్పుడు వాటిని సద్వినియోగంచేసుకోవాలని హితవు పలికారు.అలాగే తాను చదివే రోజుల్లో ఇన్ని సౌకర్యాలు లేవన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించారు.

ఆర్.ఎల్.సి అరుణకుమారి ఇంకా ఈ కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథి ఖమ్మం జిల్లా మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారిణి అరుణకుమారి 2026- 27 అడ్మిషన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ ఎల్ సి మాట్లాడుతూ దేశంలోనే తలమానికంగా మన గురుకులాలు ఉన్నాయని చరిత్ర తెలుపుతుందని అందుకు ఉదాహరణగా బీహార్ లోని నలంద విశ్వవిద్యాలయం అని, ఎంతో మంది విదేశీయులు అక్కడ చదువుకొని గొప్పవారిగా రాణించారని ఆ స్ఫూర్తితోనే మన రాష్ట్రంలో గురుకులాల వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ప్రతి ఒక్క పేద ముస్లిం విద్యార్థి చదువుకొని వారి భవిష్యత్తుకు రాచబాట వేసుకోవాలని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వసతి భోజనం, పుస్తకాలు, బట్టలు మొదలైన సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తుందని తెలిపారు. తమ విద్యార్థులకు ప్రపంచాన్ని పరిచయం చేసే ఇంగ్లీష్ మీడియంలోనే విద్యా బోధన ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రగతికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కే.వెంకట్రామయ్యని అభినందించారు.

ప్రిన్సిపాల్ కత్తి వెంకటరామయ్య

ఇంకాఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య మాట్లాడుతూ ఇంత బిజీ షెడ్యూల్లో కూడా తమ అభ్యర్థనను మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దేనిమీదైనా పట్టు సాధించాలంటే అది కేవలం చదువుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపి, నిరక్షరాస్యుడైన కుచేలుడు ప్రపంచాన్ని చుట్టి రావాలంటే కేవలం చదువుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. అందుకని జ్ఞానాన్ని ,తెలివినిమేల్కొల్పేది చదువేననితెలిపారు.అందుకనిమహాకవి కాళోజీ అన్నట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ కలయిక అని తెలిపారు అన్నారు.అలాగే ఖమ్మం ఆర్ఎల్ సి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కె. సీతారాములు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వివంసి జి.చెన్నారావు, మైనారిటీ రిలీజియన్ పెద్దలు షేక్ నాయబ్ రసూల్,ఎండి కమల్ పాషా, ఎస్ ఐ ఓ సత్తుపల్లి ముజీబుర్రహ్మాన్, హిందీ పండిట్ కిష్టారం ఎండి రియాజ్,సి సి ఓ లక్మోజీ ఎస్సీఓవై.శేషగిరి ,దొడ్డాకుల గోపాల్ రావు,పువ్వాళ్ళ ఉమా ఇతర ఉపాధ్యాయులు, ఇమాములు, సదర్లు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హాఫీజ్‌పేట్ కాయిదమ్మ కుంట చెరువు వాకింగ్ ట్రాక్ త్వరలో అందుబాటులోకి..

### ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ఎన్నో సంవత్సరాలుగా స్థానికుల కలగా ఉన్న హఫీజ్ పేట్ కాయిదమ్మ కుంట చెరువు సుందరీకరణ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. స్థానిక శాసనసభ్యులు పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ, ఇంచార్జ్ చైతన్య , గౌతమ్ గౌడ్ ల విశేషమైన కృషి మరియు శ్రమతో ఈ ప్రాజెక్ట్ వేగంగా పూర్తవుతోంది. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు విస్తృతమైన సుందరీకరణ పనులు చేపట్టారు.వాకింగ్ ట్రాక్ కాలనీవాసులు మరియు గ్రామస్తుల ఆరోగ్య, వినోద అవసరాల కోసం ఒక ఆధునిక వాకింగ్ ట్రాక్ నిర్మించబడింది.

ప్రయోజనాలు ఈ అభివృద్ధి పనులు భూగర్భ జలాల పునరుద్ధరణకు మరియు స్థానిక జీవవైవిధ్యానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ ప్రారంభ తేదీ మరియు సమయ వివరాలు అతి త్వరలోనే అధికారికంగా ప్రకటించబడతాయి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా యూనిట్ క్యాలెండర్లను హైదరాబాదులోని సెక్రటేరియట్లో శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అరులైన వారికి అందజేస్తూ అధికారులు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవో గౌరవ అధ్యక్షుడు గోనమోహన్ రావు, సెంట్రల్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్.శ్రీనివాసమూర్తి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోడ యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాకుబ్, అసోసియేట్ అధ్యక్షుడు బి.అమరేందర్ గౌడ్, ట్రెజరర్ సందీప్ రెడ్డి, మరియు కాశీం, శ్రీనివాస్, చెన్నకేశవులు, హానిఫ్, సన్నీ రాజ్, శివకుమార్,శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాస్వామ్యానికి పత్రికలే బలమైన ఆధారం**

**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికల పాత్ర కీలకం**

**ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేదే నిర్భయ జర్నలిజమే**

**గ్రామీణ ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తున్న అక్షిత దినపత్రిక**

**ప్రజల హక్కులను కాపాడే సామాజిక బాధ్యత పత్రికలదే**

**ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ప్రశ్నించే ధైర్యం అక్షితలోనే ఉంది**

**తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు చెవిటి వెంకన్న**



నాగారం అక్షిత న్యూస్ : ప్రజాస్వామ్యానికి పత్రికలే బలమైన ఆధారం అని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెవిటి వెంకన్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి సమాజ దిశను నిర్దేశించడంలో జర్నలిజం ప్రధాన భూమిక పోషిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిజం అనేది కేవలం వార్తల ప్రచారం కాదు, అది ప్రజల హక్కులను రక్షించే శక్తి అని అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం, సమాజంలో మార్పుకు దారి తీసే చైతన్యం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు, గ్రామీణ ప్రజల సమస్యలు పాలకుల దృష్టికి చేరాలంటే నిర్భయమైన పత్రికలే ఆధారం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునిగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేను దగ్గరగా చేస్తున్నానని, పంట నష్టాలు, అప్పుల భారం, సాగునీటి కొరత, కనీస మద్దతు ధర, మార్కెట్ లోపాలు వంటి అనేక సమస్యలు రైతులను వెంటాడుతున్నాయని, ఈ సమస్యలను ప్రజా చర్చలోకి తీసుకువచ్చి ప్రభుత్వాన్ని బాధ్యత వహించేటట్లు చేసే శక్తి పత్రికలకే ఉందని తెలిపారు. అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ప్రారంభం నుంచి ప్రజల పక్షాన నిలబడి నిర్భయంగా పనిచేస్తుందని ఆయన ప్రశంసించారు. అధికారంలో ఉన్న వారైనా ప్రతిపక్షంలో ఉన్నవారైన ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ప్రశ్నించే ధైర్యం అక్షిత పత్రికలో కనిపిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి రైతులు, నిరుపేదలు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావేదిక పైకి తీసుకువస్తూ, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వ విధానాలుగా మార్చే దిశగా పత్రిక కృషి చేస్తుందని తెలిపారు. సమాజంలో ప్రజాస్వామ్యం బలంగా నిలవాలంటే పత్రికల పాత్ర అత్యంత కీలకమైందని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం, ప్రజల సమస్యలను నిర్భయంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం అనే బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తున్నది పత్రికలే అని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికల వల్లే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, అక్షిత పత్రిక భవిష్యత్తులో కూడా ఇదే తత్వంతో ప్రజల పక్షాన నిలబడి మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రస్తుత వార్డ్ మెంబర్ మల్లెపాక వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లెపాక యాకయ్య, జలగం అనిల్, మాజీ వార్డ్ మెంబర్ జాటోత్ రాజు, గుగులోత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రాణం విలువను తెలుసుకోవాలి

**10 నిమిషాల అసౌకర్యానికి 100 ఏళ్ల జీవితం నాశనం**

**ముడా నిధులతో 30 సీసీ కెమెరాలు**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : 10 నిమిషాల అసౌకర్యానికి 100 సంవత్సరాల జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ నగరంలో ×ముడా నిధులతో× ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ నగరాన్ని క్లియర్ సిటీ, సేఫ్ సిటీగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో, హైదరాబాద్ నగరంలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతికతనే మహబూబ్‌నగర్ నగరంలో కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో ఎక్కడ ఏ సమస్య తలెత్తినా వెంటనే గుర్తించి, ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని పరిష్కరించేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ వ్యవస్థను మరింత విస్తరిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్ సేఫ్టీ వారోత్సవాల సందర్భంగా రహదారుల భద్రతపై ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి వాహనచోదకుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఈ భద్రతా సూచనలు స్కూల్, కాలేజీ విద్యార్థులకు చేరవేయాలని అధికారులకు సూచించారు. “ప్రతి ఒక్కరూ ప్రాణం విలువను తెలుసుకోవాలి” అని ఆయన హితవు పలికారు. గత రెండేళ్లుగా నగరంలో క్రైం రేట్ కూడా భారీగా తగ్గిందన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ విషయంలో తప్పు చేసిన వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే నగరంలో పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా నగరంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సిబ్బందిని పెంచుకోవాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయ సుందరీకరణ కమిటీ చైర్మన్ పోల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లీడర్ రఘు, దేవేందర్ నాయక్, తిరుపతి నాయక్, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలి

**ఓబిసి విభాగం రాష్ట్ర కో- ఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్**



సూర్యాపేట , అక్షిత ప్రతినిధి : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని పిసిసి ఓబిసి విభాగం రాష్ట్ర కో- ఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శనివారం స్థానికంగా డిమాండ్ చేశారు.ఇదే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బలంగా లేవనెత్తారని అభిప్రాయ పడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికే జిల్లాలో ఎమ్మెల్యే,కార్పొరేషన్ పదవి, మార్కెట్ కమిటీ చైర్మన్,వైఫ్ చైర్మన్ వంటి కీలకమైన ప్రజాప్రతినిధి పదవులు ఒకే సామాజిక వర్గానికి దక్కిన నేపథ్యంలో,బీసీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం జరగడం లేదని వాపోయారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం సూచించే సామాజిక న్యాయం,సమాన ప్రతినిధ్యం సూత్రాలకు అనుగుణంగా, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవిని తప్పనిసరిగా బీసీ వర్గానికి కేటాయించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయమై త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజ్, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు,జిల్లా మంత్రి,ఇంఛార్జీ మంత్రి,జిల్లా ఎంపీ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర ఓబీసీ చైర్మన్ లను కలిసి బీసీలకు కేటాయించాలని వినతి పత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. బీసీ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఇది పార్టీ సిద్ధాంతాలకు పూర్తిగా అనుగుణమైన అంశంగా నాయకులు స్పష్టం చేస్తున్నట్లు వెల్లడించారు.

# రిపబ్లిక్ డే వేడుకలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలి

**సంగిశెట్టి క్రిస్టఫర్ సామాజిక కార్యకర్త**



వలిగొండ/ అక్షిత న్యూస్: రిపబ్లిక్ డే వేడుకలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలని సామాజిక కార్యకర్త మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.. సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రం రాజ్యాన్ని నిర్మించాలని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు శ్రమించి, ఎన్నో నిద్రలేని రోజులు గడిపి భారత రాజ్యాంగాన్ని లిఖించారని, తాను రాసిన రాజ్యాంగ రచనలను 1949 నవంబర్ 26న సమర్పించారని, 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చిన రోజు కాబట్టి రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని తెలిపారు.. కానీ ప్రస్తుతం అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకోకుండా, రిపబ్లిక్ డే సందర్భంగా కనీసం ఆయన ఫోటోను కూడా పెట్టకుండా మర్చిపోతున్నారని మండిపడ్డారు.. రిపబ్లిక్ డే సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక జీవో జారీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు..

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# అప్రమత్తతోనే ప్రమాదాలకు చెక్

### రోడ్డు భద్రతతోనే మన భద్రత

### నారాయణపేట సరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**నారాయణ పేట టౌన్, అక్షిత న్యూస్ :** అప్రమత్తతోనే ప్రమాదాలకు చెక్ పడుతుందని జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ, ఆర్‌టీఏ సభ్యులు పోశాల్ రాజేష్ లు అన్నారు. రోడ్డు భద్రతను పాటిస్తే మన కుటుంబాలు భద్రంగా ఉంటాయన్నారు. శనివారం స్థానిక సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ , ఆర్‌టీఏ సభ్యులు పోశాల్ రాజేష్ , ఏఎంవీఐ సాయి తేజలు మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన శిక్షల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడటం, ట్రిపుల్ రైడింగ్ చేయడం ప్రాణాంతకమని హెచ్చరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని కోరారు. ప్రమాద బాధితులను కాపాడేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహవీర్' పథకం గురించి, అలాగే ప్రాణాలను నిలబెట్టే 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గోవింద్ , పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### అడ్లూరు సర్పంచ్ గువ్వల వెంకట్ శిరీష



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మండలంలోని అడ్లూరు గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ గువ్వల వెంకట శిరీష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా మొక్కల పెంపకంలో ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు తమ ఇండ్ల ముందు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలని సూచించారు, పచ్చని మొక్కలతోనే ఆక్సిజన్ గాలి లభిస్తాయని అందుకని వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు అలాగే ఏపీవో, టి ఓ, లు పాల్గొన్నారు

# అక్షిత అక్షరం.. ప్రజాపక్షం

### అక్షిత జాతీయ దినపత్రిక -2026క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సీడీపీఓ మమత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్-2026 లను శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ స్వగృహంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ బాగుందని సమగ్రంగా ఉందని పేర్కొన్నారు. చిన్నపత్రికలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కోరారు. అదేవిధంగా ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత క్యాలెండరు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కార్యాలయ ఎఫ్ఎఒ ఎం.బాలాజీనాయక్, పాత్రికేయులు ఖాజా హామిదుద్దిన్, ఎండి.అస్లాం, కాంగ్రెస్ నాయకులు, ఐసిడిఎస్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, సూపర్ వైజర్లు నాగమణి, నజీమా బేగం, పద్మ, బి.రాధిక, లీలకుమారి, లక్ష్మిలు పాల్గొన్నారు.





# విద్యతోనే బాలికల సంపూర్ణ అభివృద్ధి

### సీడీపీఓ రేఖల మమత



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** విద్య ప్రతి ఒక్కరి ఆయుధమని, ఆ ఆయుధం చేతిలో బాలికలు సంపూర్ణ అభివృద్ధి, సాధికారత సాధిస్తారని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. శనివారం జాతీయ బాలిక సాధికారత దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ ఐసీడఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో బాలికలకు ఆడపిల్లల రక్షణ, బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలోని ఉత్తీర్ణులు అయిన బాలికలకు మొదటి బహుమతి దివ్య జ్యోతి .రెండవ బహుమతి శిల్ప కు సిడిపిఓ మమత, హెడ్మాస్టర్ కురువనాయక్ లు బాలికలకు అందజేశారు. ఆడపిల్లలతో బెలూన్స్ ఎగురవేస్తూ ఆడపిల్లలు అన్ని రంగాలలో




రాణించాలంటే ఆడపిల్లలు చదువుపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని చదువు ప్రతి ఒక్కరికీ ఆయుధం లాంటిదని అలాంటి ఆయుధం మనచేతిలో ఉంటే అన్ని రంగాలలో ఆడపిల్లలు ముందు ఉంటారని తెలిపారు.అనంతరం ప్రాజెక్టు పరిధిలోని ఇస్లాంపుర సెక్టార్ నెహ్రూనగర్ 1 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన (ఇసిసి.డే) కార్యక్రమమం క్రింద అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించడం వలన పిల్లలకు మానసిక శారీరక అభివృద్ధి మెరుగు పడుతుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రైవేటు స్కూల్లకు ధీటుగా ప్రీస్కూల్ మెటీరియల్ అందుబాటులో ఉంది పిల్లల పోషణ స్థితి మెరుగుపడేందుకు ఒకపూట భోజనం, ఉడికించిన గుడ్డు, మురుకులు అందిస్తున్నామని అంగన్వాడి సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె నాగమణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, పిఇటి కిరణ్ ప్రవీణ్, అంగన్వాడి టీచర్స్ రషీదా బేగం, పి.కవిత, పి.యాదమ్మ, కె.లక్ష్మి, పద్మజా దేవి, షాహిన్ మున్నిస బేగం, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు బాలింతలు, పెద్దలు పాల్గొన్నారు.ఈదులగూడెం అంగన్వాడీలో బాలిక దినోత్సవం, ఈసీసీ డే నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ బొందు పార్వతి సిహెచ్ రామంజమ్మ, ఎం.లలితమ్మ, జి రజిత, హెల్పర్లు జి.లక్ష్మి, బి లక్ష్మి, తల్లులు శైలజ రేణుక చైతన్య పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైనేజి అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్ వీధి



దీపాల పని తీరు పర్యవేక్షించాలని మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు.

ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ కలెక్టరేట్ ఏవో కె శ్రీనివాసరావు పోలీస్ సిఐ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు ముస్లిం మత పెద్దలు మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంట్లు / సెక్రటరీ ) మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఓటర్లలో బీజేపీకి ప్రజాదరణ

**మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ సన్నాహక సమావేశం**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో వనపర్తి మున్సిపాలిటీ 33వ వార్డులో పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థుల ఆశావాహులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు డి. నారాయణ, వనపర్తి మున్సిపాలిటీ కన్వీనర్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వనపర్తి మున్సిపాలిటీలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను వివరించడంతో పాటు, మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు అభ్యర్థులు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు అందించారు. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్, సంస్థాగత కార్యదర్శి కేతూరి బుద్దన్న మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. బూత్‌ల బలోపేతమే వార్డు గెలుపుకు పునాది అని



పేర్కొంటూ, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశం ద్వారా బీజేపీ సంస్థాగతంగా మరింత బలపడుతూ, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించే దిశగా అడుగులు వేస్తోందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కోర్ కమిటీ సమావేశం మేరకు వనపర్తి మున్సిపాలిటీలో బిజెపి పటిష్టత కోసం ఈనెల 28న పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని తెలపడం జరిగింది వనపర్తి మున్సిపాలిటీ కైవసం దిశగా సర్వేలు అనుకూలంగా ఉన్నాయి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, జిల్లా కోశాధికారి కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి: సత్తుపల్లి ఇన్స్పెక్టర్




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూసురక్షితమైన ప్రయాణం సాగించాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో శనివారం సత్తుపల్లి పట్టణంలోని జీవి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సిబ్బందికిఅవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ..అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాధ్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు జివి మాల్ సిబ్బంది పాల్గొన్నారు...

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు**



**దేవరకద్ర, అక్షిత న్యూస్ :** బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు పిలుపు నిచ్చారు. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన జాతీయ బాలికా దినోత్సవ వేడుకలకు సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కవిత లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు మాట్లాడుతూ బాలికల భవితకు విద్యా అవసరం అన్నారు. బాలికలందరూ విధిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఆడపిల్లలు చదువుకుంటేనే హక్కులు, సమానత్వం, ఆరోగ్యం పై అవగాహన కలుగుతుందన్నారు. బాలికల చదువుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. జాతీయ బాలికా సాధికారిత దినోత్సవ విశిష్టత గురించి పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ వివరించి అవగాహన కల్పించారు. అనంతరం భారత సేవాశ్రమ సంఘం సహకారంతో బాలికలకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత, ప్రాథమిక పాఠశాల హెచ్ యం కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం మురళీధర్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, కావాలి సుజాత, గ్రామస్థులు రాజు గౌడ్, వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

## టి డి పి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు చందానగర్ డివిజన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యకర్తల సంక్షేమ నిధి రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బి.వి. సుబ్బారావు, నామిని వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఒక్క పిలుపుతోఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమం ను ఒక కన్నుల పండుగల జరుపుకున్నారు.

## గర్భిణీ స్త్రీలు సరైన పోషక ఆహారం తీసుకోవాలి

### సర్పంచ్ సహింద్ర బిక్షపతి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారాన్ని తీసుకుంటూ ఆహారంలో పాలు గుడ్లు ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలని క్యాల్షియం ఇతర మినరల్స్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకుంటూ సరైన వ్యాయామం చేయాలని రాయపర్తి సర్పంచ్ సహింద్ర బిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నాడు మండల కేంద్రం లొని గర్భిణీ స్రీలకు గ్రావిడ్ హోమ్ హాస్పిటల్ వారు రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారె సాహెంద్ర బిక్షపతి డాక్టర్ రమ్య వందన శెట్టి పాల్గొని గర్భిణీ స్రీలకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలొ కార్యదర్శి వినోద్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్ గర్భిణీ స్రీలు పాలుగోన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ ను గౌరవించే బాధ్యత మనందరిపై ఉంది

### ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ



**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఆర్టీసీ డ్రైవర్లను గౌరవించే బాధ్యత మనందరిపై ఉందని డ్రైవర్స్ డే సందర్భంగా డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ అన్నారు శనివారం డ్రైవర్ సోదరులకు గులాబి పువ్వులను అందజేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ. డ్రైవర్ సోదరులు ప్రాణాన్ని ఫణంగా పెట్టి సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్ సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టీసీ లాభదాయకంగా నడవడానికి చేస్తున్నటువంటి వారి కృషికి ప్రత్యేక డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఎస్ ఎస్ రావు, శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# పంచాయతీల ప్రగతిలో సర్పంచ్‌లే కీలకం

### జిల్లా కలెక్టర్ కె. హరిత





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక అని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో కాగజ్ నగర్ డివిజన్ లోని కాగజ్ నగర్, దహేగాం, బెజ్జూర్, చింతల మానేపల్లి, కౌటాల మండలాలకు చెందిన సర్పంచ్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని, గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ లకు పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని, పంచాయితీలలో ఆదాయ వనరులు పెంచుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు కనీస సౌకర్యాలు అందే విధంగా చూడాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో రైతులు ఒకే రకమైన పంట మాత్రమే కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక అభివృద్ధి చెందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయితీ విధులు, అధికారాలు, ప్రజా సంక్షేమంపై అందిస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, 5 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, శిక్షకులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## మూర్తి త్రయం మన ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటారు

### విద్యార్థులకు మూర్తి త్రయం పుస్తకాలు

### పోటీలు నిర్వహించి బహుమతులు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మన మూర్తి త్రయం (రామకృష్ణ పరమహంస,శ్రీ శారదామాత, స్వామి వివేకానంద) భారత ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేశరని స్థానిక శ్రీరామకృష్ణ ,వివేకానంద సేవాసమితి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు,పసుపులేటి నాగే శ్వరరావులు అన్నారు. ఆ సంస్థల ఆధ్వర్యంలో మూర్తి త్రయం అనే పుస్తకాలను ఇటీవల విద్యార్థులకు అందజేసికొద్దిరోజుల తరువాత దానిపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. శనివారం విశ్వశాంతిలోజరిగినబహుమతుల అందజేత కార్యక్రమమం లో వారు మాట్లాడారు. శ్రీ రామకృష్ణ పరమహంసఆధునిక భారత ఆధ్యాత్మిక గురువు.భక్తి, జ్ఞానం, కర్మ అనే మార్గాల ద్వారా దైవానుభూతి సాధ్యమే అని తన జీవితం ద్వారా చూపించారు. ఆదర్శ మాతృత్వం. శారదామాత శ్రీ రామకృష్ణ పరమహంస వారి ధర్మపత్ని. ఆధ్యాత్మిక తల్లి. కరుణ, సహనం, మాతృత్వానికి ప్రతీక. స్వామి వివేకానంద.. వీరు శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడు. భారత యువతకు మహా ప్రేరణ.భారత ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అని వారు పేర్కొన్నారు. ఈ పోటీలలో విశ్వశాంతి విద్యాలయానికి చెందిన రోహన్, బలసంతోశ్, శ్రీరామ్, హర్ష, ప్రజ్వలిత, పాతీ మున్నీసా, మార్దవసాయి, దీపిక, ప్రవల్లిక, యశ్వంత్ విష్ణు, వైష్ణవి, హేమ చంద్ర,

## ఒత్తిడిని జయిస్తే విజయం మీదే

### కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ ప్రకాష్ బనావత్




**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే విజయం మీ సొంతమవుతుందని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ ప్రకాష్ బనావత్ అన్నారు. శనివారం మండలంలోని బాబా పూర్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గరికొస్తున్న కొద్ది పిల్లల్లో అనేక రకాల ఒత్తిడి ,భయం పెరిగి చదివినది గుర్తుకు రాదాని తద్వారా పిల్లలు ఆందోళన చెందడం జరుగుతుందన్నారు. దీంతోపాటు ఆరోగ్యం క్షమించడం, నిద్ర రాకపోవడం ఎంత చదివినా గుర్తుకు రాకపోవడం జరుగుతుందని తెలిపారు. మానసిక శారీరక ఒత్తిడికి గురవడం వల్ల పరీక్షల్లో ఫెయిలవుతామనే భయం పెరిగి మరింత ఒత్తిడికి లోనవ్వడం వల్ల పరీక్షల్లో విఫలమయ్యే అవకాశం ఉంటుంద తెలిపారు. వీటన్నింటి నుండి బయటపడాలంటే అద్భుతమైన నాలుగు చిట్కాలు పాటించాలని సూచించారు. పీస్ ,ప్లానింగ్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్ ఈ నాలుగింటిని పాటిస్తే భయాన్ని ఓడించవచ్చని పి ఫోర్ మంత్రాన్ని బోధించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి పెట్టకుండా స్నేహపూర్వకంగా విద్యను బోధించినట్లయితే వారిలో మరింత మనో ధైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల్లో పదికి పది రావాలంటే భయాన్ని విడనాడాలని సూచించారు. విద్యార్థుల మనసులో ఎలాంటి ప్రశ్నలు ఉత్పన్నమైన వాటిని నివృత్తి చేసుకునేలా దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.